







హైదరాబాద్ వార్త

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**హైదరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త**

ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ ఉల్ ఫితర్)ను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాతబస్తీలోని చారిత్రక మీరాలం ఈద్గా, మక్కా మసీదులో జరిగిన ప్రార్థనలో వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పాతబస్తీలో దక్షిణ మండ లం పోలీ సులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మీరాలం ఈద్గా, మక్కా మసీదులో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించిన అంతరంరం జాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మీరాలం ఈద్గాలో జరిగిన ప్రార్థనలో హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, బహదూర్‌పుర ఎమ్మెల్యే ముబీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నగర్ పోలీసు కమి షనర్ సి.వి.ఆనంద్ బందోబస్తును పర్యవేక్షిం చారు. అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, జాయింట్ సిపి జోయల్ డెవిస్, సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రాతో పాటు పలువురు పాల్గొన్నారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



పాతబస్తీలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న నగర పోలీస్‌కమిషనర్ సి.వి.ఆనంద్

# టార్గెట్ కంటే ఎక్కువే..

- ఆస్తిపన్ను వసూళ్లలో జిహెచ్ఎంసి రికార్డు
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి 2012.36 కోట్లు వసూలు
- జిహెచ్ఎంసి చరిత్రలోనే తొలిసారిగా 2 వేలకోట్లు దాటినట్లు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త:**

హైదరాబాద్: ఆస్తి పన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ ఎంసి) రికార్డు సాధించింది. గ్రేటర్‌పరిధిలో పన్ను వసూళ్లు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.2012.36 కోట్లు వసూలైనట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. జీహెచ్ఎంసీ చరిత్రలోనే తొలిసారి గా ఆస్తిపన్ను వసూళ్లు రూ.2వేల కోట్లు దాటినట్లు తెలిపింది. వన్‌టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం కింద రూ.465.07 కోట్లు వసూలైనట్లు జిహెచ్ ఎంసి పేర్కొంది. 2024-25ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను లక్ష్యం రూ.1970.10 కోట్లుగా నిర్దేశిం చుకున్నారు. కానీ అదనంగా రూ.42.26 కోట్లు వసూలు చేశారు. మరో రూ.50కోట్ల వరకు రావ చ్చుని అధికారులు అంచనా వేస్తున్నారు. జీహెచ్ ఎంసీపరిధిలో 19.49లక్షల ప్రాపర్టీలు ఉన్నాయి. వీటిలో రెసిడెన్సియల్ 16.35లక్షలు, నాన్ రెసి డెన్షియల్ 2.80లక్షలు, మిక్స్‌డ్ 34 వేలు ఉన్నాయి. ఇప్పటివరకు సుమారు 16లక్షల మంది రూ.2012.365కోట్లు చెల్లించినట్లు సమాచారం. అత్యధికంగా శేరిలింగంపల్లి, చందానగర్, ఖైరతా బాద్, జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, ఎల్బీనగర్ ప్రాం తాల్లో ఆస్తి పన్ను వసూలవుతుందని అధికారులు చెబుతున్నారు. అలాగే చార్మినార్ జోన్‌లో అత్య ల్పంగా వసూలైనట్లు తెలిపారు.కాగా జీహెచ్ఎంసీ రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేసేందుకు గాను అదనపు కమిషనర్(రెవెన్యూ) అనురాగ్ జయంతి, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి బాగా కృషిచేశారని కమిషనర్ ఇలంబర్తి ప్రశంసిం చారు. వీరితోపాటు బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్ స్పెక్టర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు కష్టపడి పనిచేయడంతోనే టార్గెట్ కంటే ఎక్కువగా ఆస్తిపన్ను వసూలైందని కమిషనర్ తెలిపారు.



**నేటి నుంచి ఎర్లీబర్డ్ స్కీం..5 శాతం రాయితీ..**

హైదరాబాద్ నగర వాసులకు జిహెచ్ఎంసి మరో భారీ ఆఫర్ ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను చెల్లింపుపై కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధి కారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తిపన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5శాతం రాయితీ పొందే అవకాశం ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీబర్డ్ స్కీం అందుబాటులో ఉండనుంది. కేవ లం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయి లపై ఎర్లీబర్డ్ స్కీం వర్తించని విషయం తెలిసిందే. అలాగే సోమవారం నాటికి 2024-25 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను ఓటీఎస్ స్కీం ముగిసింది.

## సిఎం రేవంత్‌రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు



సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,మార్చి 31 ప్రభాతవార్త:**

ఉగాదిపండుగను పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొనా న్నరు.

**శ్రీరామనవమి వేడుకలకు రావలసిందిగా ఈటలకు ఆహ్వానం**

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 31, ప్రభాతవార్త:** ఏప్రిల్ 6వ తేదీన కూకట్‌పల్లిలోని శ్రీ సీత రామచంద్రస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుతూ సోమవారం ఆలయ ఈవో అంజయ్య మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నివాసానికి బిజెపి రాష్ట్ర నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వెళ్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ చారి, పవన్ చారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఔరంగజేబు సమాధిని కూల్చివేసి
## సముద్రంలో వేస్తాం : రాజాసింగ్

**గోషామహల్, మార్చి 31ప్రభాతవార్త:** సంచనాలకు మారు పేరు గోషా మహల్ నియోజకర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్, ధర్మ పరిరక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసేందుకుగాను సిద్ధంగా ఉన్నట్లు యువతను ఆకర్షి తులవుతుంటారు. హిందుదేశంలో పుట్టి హిందూ దేవతల శోభయాత్రలకు ఎందుకు అనుమతులు తీసుకోవాలని,మహారాష్ట్రలో ఔరంగ జేబు సమాధిన్ని కూల్చివేసి సముద్రంలో పడేస్తామని సంచలమైన వ్యాఖ్యలు చేశారు. అవసర మైతే మహరాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ నుంచి పెద్దసంఖ్యలో హిందులం తరలివెళ్తామన్నారు.అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం పూరైన తర్వాత బాబర్, ఔరంగజేబు వారసులు పరేషాన్ అవుతున్నారని హేళన చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందన్నారు. ముఖ్యంగా శ్రీరామ నవమి ఏప్రిల్ 6వ తేదిన నిర్వహించే శ్రీరామ శోభయాత్రను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీశోభ యాత్రకు హిందువులు,యువత పెద్దఎత్తున్న తరలిరావాలని పిలుపు నిచ్చారు.

**కాంగ్రెస్ నేత మాణిక్‌రావుఠాక్రేకు ఆహ్వానపత్రిక అందజేత**



మాణిక్‌రావ్ ఠాక్రేకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న మోహన్

**అడ్డగుట్ట,మార్చి 31 ప్రభాతవార్త:** ఈ నెల 12న సికింద్రాబాద్ నార్త్ లాలాగూడలోని శ్రీవీరహన్‌మాన్ దేవాలయంలో నిర్వహించనున్న హన్ మాన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని ఏఐసిసి ఉపాధ్యక్షులు, బీహార్ కాంగ్రెస్ పరిశీలకులు మాణిక్ రావ్ ఠాక్రేకు సికింద్రాబాద్‌కు చెందిన కాంగ్రెస్ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# టిజిఐఐసి ప్రకటనను ఖండించిన హెచ్‌సియు

**రెవెన్యూ అధికారులు 400 ఎకరాల్లో ఎలాంటి సర్వేచేయలేదని వెల్లడించిన యూనివర్సిటి**

**హెచ్‌సియు భూములపై డిఫెన్స్‌లో పడిన రేవంత్ సర్కార్**

**శేరిలింగంపల్లి, మార్చి 31 ప్రభాతవార్త**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన విష యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీజీ ఐఐసీకి కేటాయించిన స్థలం యాజమాన్యం, యూనివర్సిటీ భూముల హద్దుల నిర్ధారణ విష యంలో ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఖండిం చింది. 400 ఎకరాల భూమిని గుర్తించేందుకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రెవెన్యూ అధికారులు జూలై 2024లో ఎలాంటి సర్వే నిర్వహించలేదని, తాజాగా హెచ్‌సీయూ రిజిస్ట్రార్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తమదేనని కోర్టులో సాధించిన విజయంతో ఆ భూములు ప్రభుత్వ పరం అయ్యా యని రాష్ట్ర సర్కార్ ఇవాళ ప్రకటన చేసింది. సర్వే నిర్వాహణ విషయంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ 2024 జూలై 18న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు మెయిల్ చేశారని, హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024 జులై 19న యూనివర్సిటీ అధికారులు, యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే నిర్వహించి అదే రోజున హద్దులు నిర్ధారించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన తాజాగా హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తోసి పుచ్చారు. ఇప్పటివరకు కేవలం భూమి ప్రాథమిక పరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. ఇటీ వల పత్రికల్లో వచ్చిన టీజీఐఐసీ ప్రకటనను కూడా యూనివర్సిటి ఖండించినట్లు పేర్కొన్నారు. యూనివర్సిటికి కేటాయించిన భూమి ఏదైనా బదిలీ జరగాలంటే అది యూనివర్సిటి కార్య నిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగు తుంది. ఈ విషయంలో యూనివర్సిటీ అడ్మినిస్ట్రే షన్ స్టేక్‌హోల్డర్స్, మీడియా ప్రతినిధులు యూని వర్సిటీ ధృవీకరించని ఏ సమాచారాన్ని వ్యాప్తి చేయటం ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఓ వైపు ప్రతిపక్షాలు ఈ భూముల విషయంలో తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నవేళ తాము చేసిన ప్రకనట పై హెచ్‌సీయూ నుంచి వ్యతిరేకత రావడం రేవంత్ సర్కార్‌ను డిఫెన్ స్‌లోనికి నెట్టినట్లైంది. మరి యూనివర్సిటీ ప్రకటనపై ప్రభుత్వం ఎలా రియాక్ట్ అవుతుందో వేచి చూడాలి.

## నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి : సాయిబాబా

**ముషీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** నీటి ఎద్దడి రాకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు.సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభంలోనే నగర శివారు ప్రాంతాలలో ప్రజలు తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే గతంలో కర్నాటక రాష్ట్రంలో మాదిరి తాగడానికి కూడా నీళ్లు దొరకకుండా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడిని నివారించేందుకు హైదరాబాద్ మెట్రోల వాటర్ వర్క్స్ సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్‌లను అధికార పార్టీ నాయకులకు, వారి అనుచరులకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలాశయాల్లో నీటి నిల్వలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని, భూగర్భ జలాలు పాతాళంలోకి పోతున్నాయని, ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వచ్చే రెండు నెలల్లో ఇంకెంత ఇబ్బందులు తలెత్తుతాయో ప్రభుత్వం ఆలోచించి, ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న టిడిపి నేత సాయిబాబా

## పేదలకు వరం సన్నబియ్యం

**రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్**

**ముషీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకం పేదలకు వరమని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ కొనియాడారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలుచేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఆహారం అదించాలనే లక్ష్యంతో సన్నబియ్యం సరఫరా చేయటం అభినందనీయమని కొనియాడారు. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే ఆ దొడ్డు బియ్యం తినలేక పస్తులు ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, పది సంవత్సరాలు పాలన చేసిన బీఆర్‌ఎస్‌కు ఈ ఆలోచన రాకపోవటం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు. గతంలో వరి సాగు చేస్తే ఉరి అన్న ముఖ్యమంత్రి ఆయన ఫామ్ హౌస్‌లో మాత్రం వరి పండించుకొని, క్వింటాలుకు నాలుగువేలు పొదిన విషయాన్ని ప్రజలు మరిచిపోరని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తూ వస్తోందని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు అందచేయటం కూడా ప్రభుత్వ ఆలోచనలో ఉందని స్పష్టం చేశారు. రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చే పథకం చరిత్రలో నిలిచిపోయే అంశమని కొనియాడారు.

### సీతారాములకు పూజలు

**బేగంబజార్, మార్చి 31 ప్రభాతవార్త:** శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గొల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేందర్, జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు, శ్రీనివాస్‌యాదవ్, కటప్ప రామకృష్ణ, మయూర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్‌లో బెల్టుషాపులు...
# యధేచ్ఛగా అక్రమ మద్యం అమ్మకాలు

* 24 గంటలు అందుబాటులో మద్యం * గాల్లో కలుస్తున్న ప్రాణాలు * ఇప్పటికే వంద మంది వరకు మృతి.. ఆందోళనలో గ్రామస్తులు
* బెల్టు షాపులో సమరభేరి మ్రోగించిన గ్రామస్తులు * అఖిలపక్ష నేతలు, గ్రామ ముఖ్యుల సమావేశం *బెల్టు షాపులను మూయించాలని తీర్మానం

**సరూర్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:**

గణేష్ లడ్డూ వేలాలు, వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ఉమ్మడి తెలుగు రాష్ట్రా ల్లోనే కాకుండా దేశ, విదేశాల్లో విశేష ప్రాచుర్యం పొందిన హైదరాబాద్ నగర శివార్లలోని బాలా పూర్ గ్రామంలో బెల్టుషాపులపై గ్రామస్తులు సమరభేరి మ్రోగించారు. గడచిన కొన్నేళ్లుగా ఈ గ్రామంలో యధేచ్ఛగా రాత్రింబవళ్లు బెల్టు షాపుల ద్వారా మద్యం అందుబాటులో ఉండడం పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు శాపంగా మారింది. ఇప్పటికే బెల్టుషాపుల పుణ్యాన వేళాపాలా లేకుండా తాగుడుకు బానిసలై దాదాపు వందమంది వరకు చనిపోవడం జరిగింది. గ్రామం లోని దాదాపు ఎనిమిది, పది బెల్టు షాపుల్లో రౌండ్ ది క్లాక్ అంటే 24 గంటల పాటు మద్యం లభించడం దానికి బానిసలైన వారి కుటుంబాలకు శాపం అయింది. ఈ మహమ్మారివల్ల చనిపోయిన వారిలో అత్యధికులు కూలినాలి పనులు చేసుకునే పేదలు, చిన్నపాటి ఉద్యోగాలు చేసే సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారితో పాటు ఇతర సామాజిక కులాల వారు కూడా ఉండడం గమనార్హం. ఇటీవల కాలంలో మద్యం మహ మ్మారికి వరుసగా కొంత మంది బలవడంతో గ్రామంలో కలకలం రేపింది. దీంతో అందరి దృష్టి మద్యం..దానిని అమ్మే బెల్టు షాపులపైకి వెళ్లింది. దీనిపై సామాజిక దృక్పథం ఉన్న కొందరు స్పందించి గ్రామంలో బెల్టు షాపులకు కళ్లెం వేయాలనే నిర్ణయానికి వచ్చారు.

**సమావేశమైన అఖిల పక్ష నేతలు, గ్రామ ముఖ్యులు**

ఈ నేపథ్యంలో సోమవారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి. నవారు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు, గ్రామ ముఖ్యులతో రాజకీయాలకతీతంగా, కులా లకు అతీతంగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బెల్టు షాపుల వల్ల



బాలాపూర్‌లో బెల్టుషాపుల నిరోధానికి సమావేశమైన అఖిల పక్ష నేతలు, గ్రామ ముఖ్యులు

ఆగమవుతున్న కుటుంబాలు, చనిపోతున్న వారి విషయమై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఏ సమ యంలోనైనా గ్రామంలో మద్యం అందుబాటులో ఉండడం.. ఉదయం, పగలు, రాత్రి, మధ్యరాత్రి, తెల్లవారుజామున అనేది తేడా లేకుండా అవసర మైన వారికి మద్యాన్ని అమ్మే బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపాలని వారంగా ఏకగ్రీవంగా నిర్ణయించారు. గడచిన కొన్నేళ్లల్లో మైనర్లు, యువకులతోపాటు అన్ని వయస్సుల వారు పెద్ద సంఖ్యలో మందుకుబానిసలై చనిపోవడాన్ని వారు సీరియస్‌గా తీసుకున్నారు. ముఖ్యంగా కూలీలు, మేస్త్రీలు, ఇతర చిన్నా చితకా పనులు చేస్తూ కుటుంబాలను పోషించే వారు మృతుల్లో ఉండ డం.. వారి కుటుంబాలు రోడ్డున పడడంతో సమా వేశానికి వచ్చిన వారంతా చలించిపోయారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఒక్క బెల్టు షాపు కూడా లేకుండా చేయాలని నిర్ణయించారు.

**పిఎస్, ఎక్సైజ్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేయాలని నిర్ణయం**

కాగా బాలాపూర్ గ్రామంలో నడుస్తున్న బెల్టు షాపులపై స్థానిక బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో అదే విధంగా సంబంధిత ఎక్సైజ్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలని సమావేశంలో అఖిలపక్ష నేతలు ఏక గ్రీవంగా తీర్మానించారు. స్వచ్ఛందంగా బంద్ చేయని బెల్టుషాపులపై దాడులు చేసి తిరిగి షాపులు నడవకుండా చేయాలని వారంతా ముక్తకంఠంతో నిర్ణయించారు. ఇక ఏ ఒక్కరూ బెల్టు షాపుల వల్ల నష్టపోవద్దనే దానిపై అందరూ ఒకే తాటిపైకి వచ్చి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ కీలక సమావేశంలో బాలాపూర్ గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి, మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర జైహింద్‌కుమార్, బండారి మనోహర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, ముఖ్య నేతలు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, అమ్మ బాల్‌రాజ్, మేకల సంజీవ, జోరల ప్రభాకర్, ఎమార్పీఎస్ బొర్ర రవి, తిమ్మని గిరీష్, తూళ్ల నరహరిగౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

# స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం

**కాలిబూడిదైన వస్తువులు**

**హయత్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి స్క్రాప్ దుకా ణంలోని వస్తువులు కాలి బూడిదైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్ నగర్ నుంచి ఇంజాపూర్ వెళ్లే దారిలోని పీఅండ్‌టీ కాలనీలో దుర్గాస్క్రాప్ దుకాణంలో సోమవారం సాయత్రం 6 గంటల సమయంలో మంటలు చెల రేగాయి. దుకాణంతోపాటు పక్కనున్న ఖాళీ స్థలం లోని ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనకు సమీపంలో చుట్టుపక్కల నివాసాలు ఉండడంతో ముందుగా అందరూ భయాందోళ నకు గురయ్యారు. హయత్‌నగర్ అగ్నిమాపక యంత్రంతో పాటు మరో రెండు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాద విషయం తెలుసుకున్న హయత్‌నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.





దుకాణంలో ఎగిసిపడుతున్న మంటలు, పరిశీలిస్తున్న పోలీసులు


వాజ్‌పేయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దీపక్‌రెడ్డి, గౌతంరావు

## రాజకీయాలలో వాజ్‌పేయిది ప్రత్యేక స్థానం

### బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త:** దేశ రాజకీయాలలో అటల్ బిహారీ వాజ్‌పేయికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలకు సంబంధించి బండారు ప్రశాంత్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి దీపక్‌రెడ్డి, గౌతమ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపక్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం వాజ్‌పేయ్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన కొనియాడారు. ఆయన గురించి ప్రతి బూత్‌లో, ప్రతి డివిజన్‌లో కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి తెలిసేలా చెయ్యాలని దీపక్‌రెడ్డి సూచించారు. అదేవిధంగా సీనియర్ నేత గౌతమ్‌రావు మాట్లాడుతూ సంకీర్ణ ప్రభుత్వాలను ఏ విధంగా నడిపించాలో నేర్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రవీణ్‌కుమార్, నేతలు నూనె బాలరాజు, మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు, కృష్ణగౌడ్, అజయ్, రాహుల్ చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం


ఆర్టీసిలో పదవీ విరమణ చేసిన ఆరుగురిని సన్మానిస్తున్న డిఎం

**అడ్డగుట్ట, మార్చి 31 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ డిపోలో క్రమశిక్షణతో 35 సంవత్సరాలపాటు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలను స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు విధులు నిర్వహించాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్‌రావ్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో విధులునిర్వహిస్తున్న కంట్రోలర్లు బి.మల్లయ్య, బి.లక్ష్మణ్, ఏడిసి. వెంకట్‌స్వామి, కండక్టర్ బాబురాజా, డ్రైవర్లు సాహు, మధుగోపాల్ పదవీ విరమణ చేసిన సందర్భంగా సోమవారం వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీపతి క్రిష్ణ, ఎం.ఎఫ్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొని పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తోటి ఉద్యోగులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## మత సామరస్యానికి ప్రతీక 'తెలంగాణ'

### -మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** మత సామరస్యానికి తెలంగాణా రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా నిలుస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా భోలక్ పూర్ వార్డు కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్ ఆహ్వానం మేరకు సోమవారం మేయర్ విజయలక్ష్మీ కార్పొరేటర్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేయర్‌ను సన్మానించి షిరుకుమను అందించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... మత సామరస్యానికి తెలంగాణా రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా నిలుస్తుందన్నారు, ముస్లిం హిందువులు స్నేహపూర్వకంగా ఉంటూ మతాలకు అతీతంగా స్నేహభావంతో ఉంటారని ముఖ్యంగా హైదరాబాద్ నగరం గంగా యమునా తేహజీబ్‌గా భారతంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముస్లిం హిందూ పండగలకు కలిసి మెలిసి ఉంటూ అన్నదమ్ముల జరుపుకునే వేదికగా హైదరాబాద్ నిలుస్తుందన్నారు. ఈదుల్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగకు ఆహ్వానించిన కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్, వారి కుటుంబ సభ్యులకు మేయర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : కార్పొరేటర్


రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌బస్తీలోని బీజేపీ మైనారిటీ మోర్చ సీనియర్ నాయకులు మహ్మద్ మహమూద్, సబర్మతి నగర్ బస్తిలోని బీజేపీ నేతలు రహమాత్ అలీ,యాసిన్ వారి కుటుంబ సభ్యులను.. కలిసి ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, డివిజన్ బీజేపీ పూర్వ అధ్యక్షులు రత్నసాయిచంద్, పలువురు నేతలతో కలిసి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసారు.కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, శ్రీకాంత్, వివిఎస్‌టి. రాజు, ఎం.ఉమేష్,సత్తి రెడ్డి,సురేష్,లక్ష్మణ్ యాదవ్, నర్సింహ, భరత, సాయికుమార్, ఆనంద్‌రావు, డి.కుమార్, ధనరాజ్ పాల్గొన్నారు.

## ప్రతిభచూపిన అభ్యర్థులకు సన్మానం

**చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా పోటీపరీక్షల్లో విజయంసాధిస్తానని ప్రముఖ విద్యావేత్త, సిఎస్‌బి ఐఎస్ ఆకారమ్ డైరెక్టర్ బాలలత అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్స్1 మెయిన్స్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన అభ్యర్థులు కె.అనూషారెడ్డి, కొల్లిపాక కృష్ణసాయి, ఎం.శ్రావ్యతో పాటు వందలోపు ర్యాంపులు సాధించిన వారు ముప్పైమంది ఉన్నారు. సోమవారం సాయంత్రం గాంధీనగర్ లోని సంస్థ కార్యాలయంలో బాలలత సన్మానించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంస్థ నుండి భారీ సంఖ్యలో అభ్యర్థులకు ఉత్తమ మార్కులు రావడం చాలా సంతోషంగా వుండన్నారు. వీరంతా ఉద్యోగాలు సాధించి ప్రజలకు ఎరుగైన సేవలు అందించే విధంగా ముందుకుసాగాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆకాడమీ డైరెక్టర్ ఎం.ఉమేష్‌రెడ్డి, గ్రూప్స్ ఇంచార్జ్ ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం

### తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

**చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** ఏం చదువుకున్నాం, ఏ ఉద్యోగం చేస్తున్నాం, ఏ రంగంలో ఉన్నాం అనేదాంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ తప్పకుండా ఉండాల్సిన నైపుణ్యం కమ్యూనికేషన్ అని తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థలో మ్యాజిక్ బస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కమ్యూనికేషన్ స్కిల్స్ ఎనాలికల్స్ ఐ టెక్నాలజీ టూల్స్‌లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లను అందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ మీ అభిప్రాయాలను, ఆలోచనలను, ఐడియాలను, భావాలను పంచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యం. మీ మనసులో ఏముందో, ఏం అనుకుంటున్నారో స్పష్టంగా, సమర్థవంతంగా చెప్పగలగడం ఓ కళ. సూటిగా, స్పష్టంగా, అవసరమైనప్పుడు కళాత్మకంగా మన భావాలు, ఆలోచనలు, ఆదేశాలు అయినా చెప్పగలగాలి. వ్యాపారాలు నిర్వహించే వారు కస్టమర్లతో ప్రభావవంతంగా మాట్లాడటానికి, ఉద్యోగాల్లో ఉన్న వారు ఉన్నతోద్యోగులతో తమ పనితీరు గురించి ఎఫెక్టివ్ గా చెప్పడానికి కమ్యూనికేషన్ స్కిల్ ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ చాగంటి శ్రీనివాస్, విద్యాసంస్థ డైరెక్టర్ వై విష్ణు ప్రియ, కళాశాల వైస్ ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రొఫెసర్ లింబాద్రి


మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

## కాంగ్రెస్ హాయాంలోనే మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,మార్చి 31 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీఠ వేస్తుందని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదదరులను పలు ఈద్గాల వద్ద కలుసుకుని ప్రేమపూర్వకంగా ఆలింగన చేసుకుని ఈద్‌ముబారక్ తెలియజేశారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లోని ఈద్గావద్ద సామూహిక ప్రార్థనలలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి ముస్లింలతో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి వారి ఆత్మగౌరవాన్ని నిలిపేలా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కాంగ్రెస్‌సర్కార్ ఎప్పుడూ లేని విధంగా మైనార్టీలకు రూ.3వేల కోట్ల బడ్జెట్‌ను కెటాయించినట్లు ఆయన తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకునే యువతకు స్వయం ఉపాధి పథకాలతో పాటు నాలుగు పర్సంటేజీ రిజర్వేషన్లను కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగా గ్రూప్1 పరీక్షలతోపాటు గ్రూప్-4 ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఫంక్షన్‌హాల్, మ్యారేజీ హాల్,ఇళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా కూడా ముస్లింల కోసం ఇన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, ముస్లింల ప్రగతిని కోరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి రాష్ట్ర ప్రభుత్వ ఖ్యాతిని పెంచేలా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్‌పటేల్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేశ్‌నాయక్,శివగౌడ్,వెంకట్‌రెడ్డి, రాంబాబు, బాబ్జి,ఆనంద్,మైనార్టీ నాయకులు మునఫ్‌ఖాన్, ఖాజా, హానీఫ్, ఇస్మాయిల్, హమీద్, లతీఫ్, సాహేల్, ఇమ్రాన్, రిజ్వాన్, ముస్రాఫ్, షేక్‌చంద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకులకు రంజాన్ శుభాకాంక్షలు

**తార్నాక, మార్చి 31 ప్రభాతవార్త :** ఈదుల్ ఫితర్‌వేడుక రంజాన్ పండుగను పురస్కరించుకుని తార్నాక డివిజన్ లోని బీఆర్ఎస్ మైనార్టీలను బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు ఆలకుంట హరి కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ముస్లింలకు కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. హిందూముస్లిం అన్నదమ్ముల వలె ఉండాలని ఆలకుంట హరి కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా, యాకూబ్, నిజాం, ఇమ్రాన్, ప్రశాంత్, లంబడి నరసింహ, సత్యనారాయణ, వీరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.


రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఆలకుంట హరి


మజ్జిగ పంపిణీ చేస్తున్న సత్యం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

## ఆనాథ చిన్నారులకు అండగా ఉంటాం

**శేరిలింగంపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** నిరుపేదలు, ఆనాథ చిన్నారులకు అండగా ఉంటూ సేవలందిస్తున్నట్లు సత్యం చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సత్యనారాయణ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని నల్లగండ్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న పేద,ఆనాథ చిన్నారులకు ఉగాది ప్రత్యేక పచ్చడితోపాటు మజ్జిగ, నీటి ప్యాకెట్లను సత్యం చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. హనీవెల్ టెక్నాలజీ సోల్యూషన్స్,ఎక్స్‌ఫోర్డ్ కంప్లైయన్స్ లాజిస్టిక్స్ మేనేజర్ బిక్కన్నవర్ వినోద్ హజరై ఈ సేవా వితరణ కార్యాక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సేవాభావంతో గత కొన్నేళ్లు గా తమవంతుగా సమాజానికిసేవ చేయటం, ఆనాథలకు, పేద చిన్నారులకు ఉచితంగా నోట్‌పుస్తకాల పంపిణీ,అన్నదాన వితరణ వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పేద, అనాథ బాలబాలికలు బాగా చదువుకోవాలని, అభివృద్ధిలోకి రావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జిలు అరవింద్, రమాదేవి, శ్రీధర్, ట్రస్టు సభ్యులు వసంత్, సుప్రజ,ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

**నాచారం, మార్చి 31 ప్రభాతవార్త :**

నాచారం ప్రధాన రహదారి మహంకాళి ఆలయం ఎదురుగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం భారాస మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వేసవిలో పేదల ఆకలి,దప్పిక తీర్చేందుకు అంబలి కేంద్రం దోహదపడుతుందన్నారు. బాటసారుల ఆకలి తీర్చాలన్నా ట్రస్టు లక్ష్యం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఏ రంగంలోనైనా సేవ చేయడం ద్వారానే సంతోషం కలుగుతుందన్నారు. తమవంతు సామాజిక బాధ్యతగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం నుంచి 4వేల మందికి సుమారు 60 రోజుల పాటు అంబలి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగ కిషోర్,అధ్యక్షుడు అరవింద్,ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్, కోశాధికారి జె.నరసింహారావు ట్రస్టు ప్రతినిధులు సంతోష్ అరవింద్, హోప్ సన్, అభిరామ్,భరత్ నేతలు పాల్గొన్నారు.


అంబలిని అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,
కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

# దొంగతనం చేసిన రెండు రోజులుకే నిందితుల పట్టివేత

**అల్వాల్, మార్చి 31 ప్రభాతవార్త:** చోరీ చేసిన రెండు రోజులుకే దొంగలు జైలు పాలైన సంఘటన అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. చోరీకి సంబంధించి సోమవారం అల్వాల్ పోలీసు స్టేషన్‌లో ఎసిపి రాములు మీడియాకు వివరించారు. ఓల్డ్‌అల్వాల్ లక్ష్మీ నగర్‌లో మార్చి 27వ తేదీన మహేందర్ గౌడ్ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు బంధువులు ఇంటికి వెళ్ళారు. 28వ తేదీన బాధితుని ఇంటికి తాళం పగలు కొట్టి ఉండడాన్ని గమనించి స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలిని సందర్శించి 16 తులాలు బంగారు ఆభరణాలు దొంగలు తస్కరించినట్లు నిర్ధారించారు. దొంగలను పట్టుకునే క్రమంలో సుమారు వంద సిసి కెమెరాలు ఫుటేజీలను పరిశీలించినట్లు ఎసిపి రాములు తెలిపారు. ఇదిలా ఉండగా దొంగల్లో ఒకరు పాత నేరస్తుడు ఉన్నట్లు నిర్ధారించుకున్నట్లు వివరించారు. దొంగతానికి పాల్పడింది హస్మత్‌పేట్‌కుచెందిన బండారి కౌశిక్(19) ఎల్‌బినగర్ వాస్తవ్యుడైన రవితేజ(20)గా గుర్తించారు. బండారి కౌశిక్ గతంలో గంజాయి కేసులో మల్కాజిగిరి పోలీసులు రిమాండ్‌కు విధించగా జైలుకు వెళ్ళి వచ్చిన చరిత్ర ఉంది. ఇరువురు చిన్ననాటి స్నేహితులు కాగా ఆర్థిక పరమైన ఇబ్బందులు నేపథ్యంలో తొమ్మిదవ తరగతి వరకు చదువుకుని ఆపేశారు. ఇరువురు హస్మత్‌పేట్ పాఠశాలలో చదువుకున్నారు. బతుకుదెరువు కోసం రవితేజ ఎల్‌బినగర్‌కు మకాం మార్చాడు. ఇరువురు ఏదో ఒక సందర్భంలో కలుసుకోవడం జరుగుతోంది. కౌశిక్ ప్రస్తుతం సికింద్రబాద్ ప్యారడైజ్ సర్కిల్ సమీపంలోని ఓ బట్టలు దుకాణంలో సేల్స్ మెన్‌గా మరో నిందితులు రవితేజ స్వీపర్‌గా పని చేస్తున్నారు. మార్చి 27వ తేదిన జాన్వి ఫంక్షన్ హాల్‌లో ఫుడ్ సప్లయ్ చేసే పని ఉందని రమ్మని కౌశిక్ రవితేజకు ఫోన్ చేశాడు. ఫంక్షన్ అయిన తరువాత అర్ధరాత్రి ఇరువురు మద్యం తాగారు. అనంతరం కౌశిక్‌కు చెందిన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలు దేరుతూ దొంగతనం చేద్దామని నిర్ణయించుకున్నారు. బైక్‌పై అల్వాల్ పరిసర ప్రాంతాలులో తిరుగుతూ తాళం వేసిన ఇంటి కోసం వెతకడం జరిగింది. ఓల్డ్‌అల్వాల్ లక్ష్మీ నగర్‌లో ఓ ఇల్లు తాళం వేసి ఉండడాన్ని గమనించి తమతో తెచ్చుకున్న సుత్తి సహాయంలో తాళం పగలు కొట్టి లోపలికి ప్రవేశించారు. బెడ్ రూము బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించారు.

బాధితుడు మహేష్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగ ప్రవేశం చేసిన పోలీసులు రెండు రోజులకే నిందితులను పట్టుకుని మొత్తం సొత్తును స్వాధీనం చేసుకుని జైలుకు పంపించారు. దొంగలను పట్టుకోవడంలో మంచి పని తీరును కనపరిచిన అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ రాహుల్ దేవ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలి నాయుడు క్రైమ్ సిబ్బందిని ఎసిపి రాములు అభినందించారు.


స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలుతో ఎసిపి రాములు


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న కాసలనాడు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు

## ఘనంగా ఉగాది వేడుకలు

**ముషీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** కాసలనాడు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కవాడిగూడలోని ముదిగొండ శంకరాధ్య మఠంలో ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన వేడుకలలో సమాఖ్య అధ్యక్షులు మిస్సుల శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తూ సమాఖ్య ఏర్పడిన నాటి నుండి చేపట్టిన కార్యక్రమాలు, సమాఖ్య లక్ష్యం తదితర అంశాలను వివరించారు. తేజోమూర్తుల రామకృష్ణశాస్త్రి గణన చేసిన విశ్వావస నామ సంవత్సర పంచాంగంను సమాఖ్య నాయకులు ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణశాస్త్రి పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహసంచారం వలన జరగబోయే ఫలితాలను వివరించారు. రామకృష్ణశాస్త్రి దంపతులను శాలువా, మెమొంటోతో సమాఖ్య నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లాస్య చేసిన నృత్యాభినయం, మిస్సుల రమ్య కర్ణాటక గాత్ర సంగీతం, గాధావజ్జుల అరుణ, స్వధా, కాశీచయనుల సత్యపద్మజలు ఆలపించిన లలిత గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ వేడుకలలో సమాఖ్య కార్యవర్గ సభ్యులు నూకల రమాకాంత్, కొమ్మాజోస్యుల రాంకుమార్, కొమ్మాజోస్యుల వెంకట రామారావు, కొమ్మాజోస్యుల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, కపిలవాయి వెంకట రమణమూర్తి, కపిలవాయి వరప్రసాద్, కాకర్ల హనుమంతరావు, కందికుప్ప శ్రీనివాస్ ఆనంద్, తామరాపల్లి శివరాం, జల్లేపల్లి మాలతి, కొమ్మాజోస్యుల పద్మావతి, మిస్సుల పద్మావతి, కందికుప్ప సుధాలత తదితరులు పాల్గొన్నారు.

## విశ్వావసునామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** దేశక్షేమం కోసం పాలకులు దైవకార్యక్రమాలు యజ్ఞయాగాలుచేస్తే తప్ప విశ్వావసు నామ సంవత్సరంలో కొంత ఉపశమనం లభిస్తుందని కళ్యాణ ఆనంద పీఠం అధినేత, శ్రీ విద్యాకంఠీరవ, ఆచార్య డాక్టర్ హనుమంతరాయ శర్మ అభిప్రాయపడ్డారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని పీఠం ఆవరణలో విశ్వావసునామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామసంవత్సరంలో ప్రతి రోజు పాలకులకు ఏదో ఒక అడ్డు తగులుతూనే ఉంటోందని, సరిహద్దు తగాదాలు, యుద్ధాలు సాగుతుంటాయని, ఆర్థిక సమస్యలు విపరీతంగా ఉంటాయని, రుణబాధలు ఎక్కువ అవుతాయన్నారు. ఈ సంవత్సరం మొదటి నాలుగు నెలలు కుజ గురు, రాహుకేతు, శనిగ్రహాలు అత్యధిక అనుకూల ప్రభావం చూపుతాయని, రైతాంగం తీవ్రంగా నష్టాన్ని ఎదుర్కొంటారని, తాను చేస్తున్నవవి, వివరణలు సూచనప్రాయం మాత్రమేనని అన్నారు. ముఖ్యంగా దేశ, జాతీయ నాయకులకు గండాలు ఎక్కువ అని, వాహన ప్రమాదాలు అధికంగా ఉంటాయని, శాస్త్రవేత్త కొత్త విషయాలను కనుగొంటారని అన్నారు. గత కొన్ని దశాబ్దాలనుంచి తాను పంచాంగాలను వెలువరిస్తున్నాని, విద్యోపాసకులుగా,, జ్యోతిష్కులుగా, ఆధ్యాత్మికవేత్తగా, సాహిత్యవేత్తగా, వాస్తునిపుణులుగా, జలాన్వేషకులుగా పేరును సంపాదించానన్నారు.

## పరంపరం నృత్య కళాకారులకు సత్కారం


నృత్యకళాకారులను సన్మానించిన దృశ్యం

**హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త:** ప్రసిద్ధి పరంపర అకాడమీకి చెందిన నృత్య కళాకారులను పలువురు ఘనంగా సన్మానించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10లో ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పరంపర కళాకారులు ప్రదర్శించిన పలు నృత్యరీతులు కళాకారులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిద్దార్థ జ్యువెలర్స్ సెలబ్రిటీ డిజైనర్‌నాగిని ప్రసాద్ ,కాలనీ వాసులు వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, కళలను కాపాడుతున్న కళాకారులను ఉగాది వేళ సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యురాలు గడ్డం సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**కంటోన్మెంట్, మార్చి 31 ప్రభాతవార్త :** మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని బిఆర్ఎస్ యువ నాయకులు టింకు గౌడ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం బోయిన్‌పల్లిలోని పలువురు ముస్లిం సోదరులను కలిసి అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఎంతో కఠిన తరమైన ఉపవాస దీక్షలు చేపట్టి తమ భక్తిని చాటుకునే ముస్లిం సోదరుల భక్తి అభినందనీయం అని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి కుటుంబంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి నెలరోజుల అనంతరం ఉపవాస దీక్షలు వీడి రంజాన్ రోజు ఆనందోత్సవాల నడుమ వేడుకలు జరుపుకుంటారని, వారి జీవితాల్లో ఆనంద వెలుగులు నిండాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ముస్లిం కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు

## నాచారం ఆరిజన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### స్క్రాప్‌లో చెలరేగిన మంటలు

**నాచారం, మార్చి 31 ప్రభాతవార్త :** మల్లాపూర్ పారిశ్రామిక వాడలో ఓ ఫ్యాక్టరీ ఆవరణలో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. ఆరిజన్ పరిశ్రమకు చెందిన స్క్రాప్ తగలబడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాద తీవ్రతకు భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. నాచారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.


మంటలంటుకున్న స్క్రాబ్

## చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించాలి



పాఠశాల వార్షికోత్సవంలో కౌన్సిలర్

**హయత్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు చేరాలని పెద్ద అంబర్‌పేట 4వ వార్డు మాజీకౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. సాయినగర్‌కాలనీలోని ఎస్‌ఎస్‌బ్లూమ్స్ స్కూల్‌లో నిర్వహించిన వార్షికోత్సవానికి హాజరైన ఆమె మాట్లాడుతూ... చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. కుటుంబ విలువలు, సామాజిక బాధ్యత, పెద్దల పట్ల ప్రవర్తించే విధానాలను చిన్నతనం నుంచే అవవాటు చేయాలన్నారు. హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ... చిన్నారులకు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో నిష్ణాతులను చేయడానికి వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, పాఠశాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న భారతీయం సత్యవాణి

**తార్నాక, మార్చి 31 ప్రభాతవార్త :** తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర కార్యాలయంలో వంజరికుల మహిళా సదస్సు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయం సత్యవాణి పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవించబడుతారో అక్కడ అభివృద్ధి, సంక్షేమం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై తెలిసేలా పెంచాలని సూచించారు. మహిళలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిచేందుకు కృషి చేయాలన్నారు. వంజరి సంఘం వారు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సంఘం వారు ఘనంగా సత్కరించారు. పిల్లలు, వివిధ సాంస్కృతిక, భరతనాట్యం చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేషం, కోషాధికారి కాలేరు అమరేందర్, ముఖ్యసలహాదారులు సాల్వేరు ముత్తయ్య, కరిపేప్రవీణ్ మహిళా అధ్యక్షురాలు గాయరి శోభ, కార్యవర్గ సభ్యురాలు ఆరెగీత, సాల్వేరు దేవిక, దాత్రిక సాయిరజని, బెండె అనురాధ, బొగ్గుల సునితతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖకు లైఫ్‌టైం అచీవ్‌మెంట్



అవార్డు అందజేస్తున్న విజయరంగ, సుధాకర్

**ఎల్.బి.నగర్, మార్చి 31 ప్రభాతవార్త:** మూడు దశబ్దాలు రాజకీయంగా రాష్ట్ర ప్రజలకు సేవ లందిస్తున్న మహిళా మంత్రి కొండా సురేఖ చేస్తున్న సేవలు అపూర్వమని లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయ రంగ పేర్కొన్నారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది శ్రీవిశ్వవసు నామ శుభాకాంక్షలు తెలియజేసి, వివిధ సేవలు అందించినందుకు గాను మంత్రి కొండ సురేఖకు లైఫ్‌టైం అచీవ్‌మెంట్‌ను తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్ సుధాకర్, వండర్‌బుక్ అఫ్ వరల్డ్ రికార్డు తెలంగాణ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ బి.విజయరంగలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ఎందరికో కొండా సురేఖ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

## రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం:ఫాతిమా



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జహంగీర్ ఫాతిమా

**ఎల్.బి.నగర్, మార్చి 31 ప్రభాతవార్త:**
రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఎల్బీనగర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా అన్నారు. రంజాన్ పర్వదినం వేడుకలను మార్గదర్శి కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధపార్టీల నాయకులు పలువురు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను కొత్తపేట మార్గదర్శి కాలనీలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ జాహేద్, మొహమ్మద్ షాహేద్, మొహమ్మద్ ఆసిఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జిమ్, కిషన్, లాడ్ ఖాధియన్, ఆనంద్‌కుమార్‌గౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



రంజాన్ పండుగ సందర్భంగా ఎర్రకుంట మసీదు వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న బండారం శ్రీకాంత్ గౌడ్

**నాచారం, మార్చి 31 ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఎర్రకుంట మసీదు వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంజాన్ పండుగ హిందూ,ముస్లిం ఐక్యతను ప్రతిబింబిస్తాయన్నారు. సమైక్యత భావనలను పెంపొందించేలా సేవాకార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. కృష్ణా రెడ్డి, శ్రీ సేవాదళ్ వెంకటేష్, ప్రేమ్ కుమార్ గౌడ్,సంతోష్ రెడ్డి, ప్రవీణ్ చారి, బొల్లం నరేష్, కే. అశోక్, సిహెచ్. నరేష్, గడ్డం శ్రీనివాస్, జి. రమేష్, జాఫర్, శ్రావణ్ గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత సమక్షంలో బాలాపూర్ శివాలయానికి వెండి నాగాభరణంను ఆలయ ఛైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి, డైరెక్టర్లకు అందజేస్తున్న దాతలు



రంజాన్ ప్రార్థనలకు హాజరైన జల్‌పల్లి మునిసిపాలిటీ ముస్లిం మైనారిటీ నాయకుడు యూసుఫ్ పటేల్



బాలాపూర్ మండలంలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చిలుకానగర్‌లో జరిగిన రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న టీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ తదితరులు



ఉప్పల్‌లో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



రామంతాపూర్‌లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

## బాలాపూర్ మండలంలో ఘనంగా రంజాన్

**సరూర్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జల్‌పల్లి మున్సిపాలిటీ, బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో నెలల రోజుల పాటు కఠిన ఉపావాస దీక్షలు పాటించిన ముస్లిం కుటుంబాలు సోమవారం రంజాన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నాయి. పలు చోట్ల ఉన్న ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల్లో పెద్దలు, యువకులు, చిన్నారులు ఒకరిని ఒకరు ఆలింగనాలు చేసుకొని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఈద్గాలను సందర్శించిన డిసిపి సునీతారెడ్డి**

కాగా రంజాన్ పండుగ సందర్భంగా మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి బాలాపూర్ రాయల్ కాలనీ, రోషన్‌దౌలా ఈద్గాలను సందర్శించారు. ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పలువురు తదితరులతో ఆయా ప్రాంతాల్లో బందోబస్తును పరిశీలించారు. అదే విధంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అయితే సామూహిక ప్రార్థనలు చేసుకోవడానికి వచ్చిన వారికి డిసిపి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.




ఈద్గాల వద్దకు బందోబస్తు నిమిత్తం వచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి: చిత్రంలో ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ముస్లింలు ఉన్నారు.

## సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక రంజాన్ : కాంగ్రెస్

**ఉప్పల్, మార్చి 31 ప్రభాతవార్త :**
రంజాన్ పండుగ వేడుకలు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయని మాజీ మున్సిపల్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత మేకల శివారెడ్డి, సల్ల రాజిరెడ్డి, బజారు మురళీగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రంజాన్ పండుగ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్ వలీ మున్నా ఆధ్వర్యంలో పేదలకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, బోరంపేట కృష్ణ, దర్శనం వినోద్ ముదిరాజ్, సుధాకర్‌రెడ్డి, చర్ల సుధాకర్‌రెడ్డి, గణేష్‌నాయక్, లక్ష్మి, వీరేందర్, బూర్గుల రమేష్‌గౌడ్, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ తగు సహకారం అందిస్తుందన్నారు. రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం హర్షనీయమన్నారు. స్వర్గీయ షేక్ బుడేసాహెబ్ ఆశయసాధనకు ఆయన కుమారుడు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. యూత్ కాంగ్రెస్ నేత షేక్ మదర్‌వలీ మాట్లాడుతూ నిరుపేదల ఆదుకునేందుకు ప్రతి ఏటా పేదలకు చీరలు, ఇతర వస్తువులు అందజేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. పేదల కోసం తన వంతు సేవ చేయాలనే లక్ష్యంతో పేదలకు చీరలు, పంచెలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి చీరలు, జాకెట్లు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు నాగరాజు, దుర్గ, హరి, కాంగ్రెస్ పార్టీ నేతలు రామకృష్ణ, మురళీ, వీరేందర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, షేక్‌మదర్‌వలీ తదితరులు

## ఇంజాపూర్ గ్రామంలో రంజాన్ పండుగ సంబరాలు

**తుర్కయంజాల్ మార్చి 31(ప్రభాతవార్త)**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలో ఈద్గా రంజాన్ పండుగ సంబరాలకు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ముస్లింల సోదరులతో పాల్గొని. సోమవారం వారు మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమ నిష్టాలతో నెలపాటు ఉపవాస దీక్షలు తీసుకొని ఉపవాసాలు ఉండి ఈరోజు ఉపవాస దీక్షలు ముగించుకుని ఈదుల్ పితార్ నమాజ్ ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదర సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేస్తూ ముస్లింలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని. అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతినిండా పని ఉండి అందరూ కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ అల్లాని కోరుకున్నారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా , ఇంజాపూర్ గ్రామ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ రహీం , ఉప అధ్యక్షులు మహమ్మద్ బురాన్ . ఉప అధ్యక్షులు మహమ్మద్ మజర్ ,మహమ్మద్ యాసీన్ ,మహమ్మద్ రఫీక్ , మహమ్మద్ ఇల్యాస్ , మహమ్మద్ ఉస్మాన్ , మహమ్మద్ షరీఫ్ , అంజాద్ ఖాన్ , మజీద్, రషీద్ ,ఐజాజ్, ఫైయాజ్ , షారుఖ్ , నజీర్ , అజారుద్దీన్ , ఫెరోజ్ , అఫ్రోజ్ గారు మరియు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేసే వారికే గుర్తింపు : ఎంపి ఈటల



హబ్సిగూడలో మొగిలిగౌడ్ రచించిన పుస్తక అవిష్కరణలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్, మార్చి 31 ప్రభాతవార్త :** ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన వారికే తగు గుర్తింపు ఉంటుందని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హబ్సిగూడలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రచయిత డా.మాచర్ల మొగిలిగౌడ్ రచించిన నాయకుడిగా ఎదగాలంటే అనే పుస్తకాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై అవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నాయకుడిగా ఎదగాలంటే ప్రజలకు దగ్గరగా ఉండాలని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మొగిలిగౌడ్ రచించిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదివి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ప్రొ.పడాల ప్రసాద్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ ఇందర్‌సింగ్, కార్యదర్శి జి.కరుణాకర్‌రెడ్డి, టి.రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన దేవాలయ కమిటీ



మంత్రి కొండ సురేఖకు హనుమాన్ చిత్రపటాన్ని అందజేస్తున్న మల్లేశం, కామేశ్వరరావు

**ఎల్.బి.నగర్, మార్చి 31 ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కొత్తపేట డివిజన్ మారుతి నగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయం కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖను శాలువాతో సత్కరించి హనుమాన్ చిత్రపటాన్ని దేవాలయం కమిటీ సభ్యులు మల్లేశం, కామేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం శృంగేరి పీఠం వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవాలయం మరో 10 సంవత్సరాల పాటు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దేవాలయం అభివృద్ధికి సహకరించాలని దేవాలయం కమిటీ సభ్యులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన మంత్రి తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## కమ్మవారి సేవాసంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న కమ్మవారి సేవా సంఘం నాయకులు

**తార్నాక, మార్చి 31 ప్రభాతవార్త :** తార్నాక కమ్మ సేవ సంఘం అధ్యక్షులు వల్లభనేని వీరభద్రయ్య ఆధ్వర్యంలో తార్నాక ప్రధాన రోడ్డుపై వేసవి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమ్మవారి సేవా సంఘం నాయకురాలు మన్నె నాగ మల్లేశ్వరి, అడుసుమిల్లి చిట్టివీరయ్య, కాట్రగడ్డ నరేంద్ర బాబు, మాదాల రాధకృష్ణ , తోటకూర చంద్రమోళయ్య, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కిలారి చరణ్, సురేష్ ప్రసాదాలకు, మజ్జిగకు విరాళాన్ని అందజేశారు. నల్లూరి శివరాం ప్రసాద్, కనకమేడల రాంబాబు, ఇస్మాయిల్ రెడ్డి, వీర మాచినేని రమేష్ బాబు, పరిటాల విజయకుమార్, కావూరి నరసింహారావు తధితర వంటి ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసల సుశీల, సుధా రాణి, సుధా, శ్రీవాణి, కుమారి, శ్రీహరి, వెంకట రత్నం, నాగేశ్వర రావు, హరి బాబు వంటి ఇతర మిత్ర బృందం పాల్గొన్నారు.

## జిల్లెలగూడ శ్రీవారి ఆలయంలో పంచాంగ శ్రవణం



పంచాంగ శ్రవణం చేస్తున్న ప్రధాన పూజారి డింగరి రామాచారి: చిత్రంలో మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జంగారెడ్డి, జ్ఞానేశ్వరచారి, భక్తులు ఉన్నారు

**సరూర్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:** ఉత్తర ద్వారం ఉన్న పురాతనమైన జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఇట శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వర చారిల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి డింగరి రామాచారి పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. ఆలయ పూజారులు, సిబ్బంది శ్రీకాంత్, అశోక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ -ఎమ్మెల్యే బలాల



ఉజా లేష ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్ పేట , మార్చి 31, ప్రభాతవార్త:** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని అక్బర్ బాగ్ లోని ఉజా లేష ఈద్గాలో లో మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు ఊ. అనంతరం ప్రజలందరికీ ఆయన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

**సరూర్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:**
మీర్‌పేట్ మున్సిపాలిటీలోని జిల్లెలగూడ పాష్ కాలనీలో రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. రంజాన్ సందర్భంగా స్థానిక పాష్ కాలనీ మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ, గుంషావళజ, పాషా, మోహిన్‌లతో పాటు వాటర్ వర్క్స్ సిబ్బంది భీమరాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా పంచాంగ శ్రావణం



హరిహర క్షేత్రంలో పంచాంగ శ్రవణం చేస్తున్న కాసుల చంద్రశేఖర శర్మ, చిత్రంలో మంగళగిరి శ్రీనివాసచార్యులు తదితరులు

**మలక్ పేట , మార్చి 31, ప్రభాతవార్త:** మలక్ పేట పల్టాన్ లోని లోని శ్రీ హరి హర క్షేత్రంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి విచ్చేసి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రాత్రి దేవాలయంలో దేవాలయం అర్చకులు కాసుల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ రాశిఫలాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సూగురు రమేష్, ఇట జోషి మార్తాండ రావు, ప్రధాన అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, సభ్యులు రోడ్డ రమేష్ , సరాపు శ్రీహరి, శెట్టి విజయ్ కుమార్, వనం సత్యేందర్, పారిజాతా రెడ్డి, వేణు అగర్వాల్ పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తాం - అంజని కుమారి



ఆంజనీ కుమారికి ఉగాది పురస్కారాలు అందజేస్తున్న నిర్వాహకులు

**మలక్ పేట, మార్చి 31 ప్రభాతవార్త:** సేవ కార్యక్రమాలను విశితంగా కొనసాగిస్తామని రాష్ట్ర సిటీ స్మాల్ కాజెస్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పివిపి అంజని కుమారి పేర్కొన్నారు. భారతి మనీ ఫౌండేషన్, ఆనందలహరి కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో అంజని కుమారికి ఉగాది పురస్కారాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలు గల ఒక వసుదైక కుటుంబమన్నారు. మన సంప్రదాయాలను పాటిస్తూ సమాజానికి తమ వంతు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఉగాది పురస్కారాలు అందజేసిన నిర్వాహకులు ప్రేమ ఆంజనేయులు, దేవేంద్ర గౌడ్ లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ రామరాజు, వెంకట్రావు ,వినోద్ గౌడ్, మీనా గోపి, దామోదర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివసాయినగర్ లక్ష్మీ గణపతి ఆలయంలో పంచాంగ శ్రవణం



లక్ష్మీ గణపతి ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న బ్రహ్మశ్రీ దేవరకొండ నరసింహ శాస్త్రి

**సరూర్‌నగర్, మార్చి 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరి నీలకంఠేశ్వర సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో పంచాంగ శ్రవణం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ దేవరకొండ నరసింహ శాస్త్రి పంచాంగ శ్రవణం గావించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక కాలనీవాసులతో పాటు పరిసర ప్రాంతాల వారు హాజరయ్యారు. అయితే పండుగ సందర్భంగా ఆలయంలో స్వామివార్లను దర్శించుకొని పూజలు చేసిన వారికి ఆలయ కమిటీ వారు ప్రతే ్యకంగా ఉగాది పచ్చడి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు ఎంవి కృష్ణారావు, మిగతా సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేసే వారికి సేవా రత్న అవార్డులు అందజేత



**రామంతాపూర్, మార్చి 31 ప్రభాతవార్త :** రామంతాపూర్ ఆనంద జ్యోతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి సేవా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన రామంతాపూర్ శ్రీనివాసపురం కాలనీలో జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తి ప్రదీప్‌నాయక్, కార్పొరేటర్లు బం దారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, ప్రిన్సిపల్ కనిగిరి సత్యనా రాయణ ప్రసాద్, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం కాలనీ నేతలు మూర్తి, విజ యక్‌కుమార్, నవీన్, మూర్తి, విజయలక్ష్మి, సరిత, శంకర్, ఉపేం దర్, పాల్గొన్నారు.